క్లుప్తంగా

బదిలీ సిబ్బందికి సన్మానం



బదిలీ సిబ్బందిని సన్మానిస్తున్న ఎంపీడీఓ, ఎంఈఓ

సత్యవేడు: ఎంఆర్‌సీ కార్యాలయంలో పని చేస్తూ బదిలీ అయిన డీటీఈఓ సతీష్, బదిలీపై వరదయ్యపాళెం నుంచి సత్యవేడుకు వచ్చిన మోహన్, ఐఈఆర్టీ జయశంకర్‌లను ఎంఈఓ రవి, ఎంఆర్పీలు సన్మానించారు. శుక్రవారం ఎంఆర్సీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ–2 ఉష, గురుకుల పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు, ఎంఐఎస్ స్వాతి, ఎంఆర్పీలు పాల్గొన్నారు.

ఎరువుల కొరత లేకుండా చూడాలి



జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు

పిచ్చాటూరు: రబీ సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.ప్రసాదరావు ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ అధికారులు, సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఆర్‌బీకేలలలో ఎరువులు, వ్యవసాయ పనిముట్లు అందుబాటు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంటల సాగు విషయంలో రైతాంగానికి అవసరమైన సలహాలు–సూచనలు ఇవ్వాలన్నారు. అర్హులైన రైతులకు వైఎస్‌ఆర్ రైతు భరోసా, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ వ్యవసాయ అధికారి ధనంజయ రెడ్డి, ఏఓ సంజీవరెడ్డి, వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో వీవీఎస్ లక్ష్మణ్



స్వామివారి దర్శనానికి వెళుతున్న వీవీఎస్ లక్ష్మణ్

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ వేదపండితులు ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

ధరణి పథకంలో అధిక వడ్డీ

సత్యవేడు: చిత్తూరు సహకార కేంద్ర బ్యాంకు యాజమాన్యం నూతనంగా తీసుకువచ్చిన ధరణి డిపాజిట్ పథకంలో డిపాజిట్ చేసే ఖాతాదారులకు 8 శాతం వడ్డీ చెల్లిస్తున్నట్టు స్థానిక బ్యాంకు మేనేజర్ తేజస్వి తెలిపారు. ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 31లోపు డిపాజిట్ చేసే ఖాతాదారుల్లో సీనియర్ సిటిజన్లకు 0.50 శాతం అదనంగా వడ్డీ చెల్లిస్తామన్నారు. డిపాజిట్ కాలపరిమితి 450 రోజులుగా ఉంటుందన్నారు. రూ.వెయ్యి నుంచి ఎంత వరకైనా డిపాజిట్ చేసుకోవచ్చని చెప్పారు. సొమ్ముకు డీఐసీజీసీ ఇన్సూరెన్సు రక్షణ ఉంటుందని తెలిపారు.

అభివృద్ధి పనులు వేగవంతం



అసిస్టెంట్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షిస్తున్న డీఈ మధుసూదనరావు

వరదయ్యపాళెం: మండలంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సత్యవేడు పంచాయతీరాజ్‌శాఖ డీఈ మధుసూదనరావు ఆదేశించారు. ఆయన శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ పనులు చేపట్టి బిల్లులు అందని, చేపట్టాల్సిన పనుల వివరాలు అందజేయాలని సూచించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరు చేసిన పనులను తక్షణం పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్షలో పంచాయతీ రాజ్ ఏఈ నాగరాజు ఉన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

వరదయ్యపాళెం: మండలంలోని కారిపాకంలో శనివారం నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరుకానున్నట్లు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం



పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ, అధికారులు



జగనన్నతోనే ప్రజా సంక్షేమం

- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని 33వ వార్డులో పర్యటించారు. కరకట్ట కట్టడంపై స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా రూ.6 లక్షలతో కాలువ నిర్మించడంతో మురుగునీరు నిల్వ చేరకుండా వెళుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు చాలా వరకు పరిష్కారం అయ్యాయన్నారు. గత ప్రభుత్వాలు ఏవీ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని.. స్థానిక సమస్యలతో పాటు సంక్షేమ పథకాల అమల్లో ఏవైనా సమస్యలు ఎదురైతే తెలుసుకోవడానికే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జనార్ధన్‌రావ్ పవార్, ముత్యాల పార్థసారథి, రత్నంరెడ్డి, స్వామిరెడ్డి భరత్‌రెడ్డి, జయకృష్ణ, కరీముల్లా, మునస్వామి, శంకర, సతీష్, మునికృష్ణ, సుకుమార్, కార్తీక్‌తేజ, గురవయ్య, ఉదయ్, నాని, మున్నా, బుల్లెట్ జయశ్యామ్, శివకుమార్‌యాదవ్, మధురెడ్డి, దామురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని.. ఇందు కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు సీఎం కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని ఇంటింటా ప్రచారం చేయడంలో కార్యకర్తలు, నాయకులు భాగస్వామ్యం కావాలన్నారు. జగనన్న కుల, మత, పార్టీలు చూడకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో గత టీడీపీ.. ఇప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ మధ్య తేడాను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ.. 2014–19 మధ్య చంద్రబాబు ఇచ్చిన 600 హామీలు నెరవేర్చలేదని.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిందని తెలిపారు. ఈ హామీలు, నవరత్నాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. వారి అభిప్రాయాలను సేకరించాలన్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసి పల్లె నిద్ర చేపట్టాలన్నారు.

ఏర్పేడు: పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం పంగూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. ప్రజలు, పేదలు బాగుపడాలంటే విద్య, ఆరోగ్యం చాలా ముఖ్యమన్నారు. ఆ విషయాన్ని బాగా గుర్తించిన నాయకుడు జగనన్న అన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసిందన్నారు. జగనన్న సీఎంగా అధికారం చేపట్టాక అన్ని రోగాలకు ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేటర్ ఆస్పత్రుల్లో ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామాల్లో స్పెషలిస్ట్ డాక్టర్‌లతో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. అనంతరం 274 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. వైఎస్సార్ సంపూర్ణ ఆరోగ్య కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గిడ్డయ్య, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమలయ్య, డాక్టర్లు శివప్రియ, నాగరాజు, శిల్ప, సర్పంచ్ లక్ష్మీప్రసన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు గున్నేరి కిషోర్‌రెడ్డి, బత్తిశెట్టి, కూనాటి రమణయ్య యాదవ్, గోవర్ధన్‌రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే జగనన్న ధ్యేయం

నాగలాపురం: ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. ఆయన శుక్రవారం నాగలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వలంటీర్లు వైద్య, ఆరోగ్య సిబ్బంది గ్రామంలో సర్వే చేసి 432 మందికి టోకెన్లు ఇచ్చారని తెలిపారు. వారికి వైద్య శిబిరంలో వైద్య నిపుణులు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్టు చెప్పారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో నాగలాపురం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు, సర్పంచ్ సుధ, రైతు సంఘ అధ్యక్షుడు చిన్నదొరై, ఎంపీపీ సింధూశ్యామ్, వైస్ ఎంపీపీ కుమారి ఉదయ్ కుమార్ రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ మోహన్ మొదలియార్, ఎంపీటీసీ రాజ, తహసీల్దార్ ప్రసన్న కుమార్, నాగలాపురం వైద్యాధికారి రాజేష్, విజయ్ కుమార్, వైస్ సర్పంచ్ సునిత తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

సత్యవేడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే.సుశీల్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. సత్యవేడు రెండో సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ వంటి విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. తిరుపతి రుయా వైద్యశాల డాక్టర్లు ఎం.హరిని(గైనకాలజిస్టు) చిన్నపిల్లల వైద్యనిపుణులు సి.విష్ణు శివప్రసాద్, పీహెచ్‌సీ డాక్టర్లు డి.మురళీకృష్ణ, లావణ్య 486 మంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు. సర్పంచ్ పి.మంజుల, ఈఓపీఆర్డీ మునిరవికుమార్, ఎంపీహెచ్ఈఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



మందులు అందజేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం



సత్యవేడులో కంటి అద్దాలు అందజేస్తున్న ఎంపీడీఓ చంద్రశేఖర్

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ యాప్‌పై అవగాహన

బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రమైన బుచ్చినాయుడుకండ్రిలోని ఈబీసీ, బీసీ, ఎస్టీ కాలనీ వాసులకు శుక్రవారం ఎంపీడీవో నరసింహారావు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ యాప్‌పై వినియోగంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. తద్వారా ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకోవడానికి సులభంగా ఉంటుందన్నారు. వలంటీర్లు, సచివాలయాల ఉద్యోగులు ప్రజలకు యాప్‌పై అవగాహన కల్పించి, సెల్‌ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, వలంటీర్లు, పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి

సత్యవేడు: ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే.సుశీల్ కుమార్ రెడ్డి తెలిపారు. సత్యవేడులో శుక్రవారం స్వచ్ఛత్ రూరల్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు మావండూరు మోహన్, సీసీఆర్ ఏపీ జేఏస్ గుర్తి త్యాగరాజు ఆధ్వర్యంలో నాభూమి–నాదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీరోడ్డు, నేతాజీ రోడ్డులో ర్యాలీ చేపట్టారు. అంతకుముందు నిర్వహించిన సమావేశంలో సుశీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ త్యాగధనుల వీరభూమి భారత దేశమని పేర్కొన్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలుస్తున్న భారత దేశ ఔన్నత్యాన్ని భావితరాలకు చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం మన సంస్కృతి కళా సంస్థ ప్రతినిధులు శంభోలు, గాయకుడు రెడ్డెప్ప అన్నులు దేశభక్తి గేయాలు ఆలపించారు.

తూము నిర్మాణానికి పరిశీలన

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పలు చెరువులకు తెలుగుగంగ నీటిని ఇవ్వడానికిగాను శుక్రవారం ఇరిగేషన్ ఈఈ మదన్‌మోహన్‌రాజు, ఫారెస్ట్ డీఆర్‌ఓ రామకృష్ణ, తెలుగుగంగ డీఈ పెంచలయ్య మెయిన్‌కాలువకు తూము నిర్మాణం కోసం పరిశీలించారు. వేణుగోపాలపురం, కాటూరు, మాలచెరువు, ఉమామహేశ్వరపురం, సాలివానిచెరువు, అయావాని చెరువు, వీయస్‌పురం, తంగెళ్లపురం చెరువులకు తెలుగుగంగ మెయిన్ కాలువకు తూమ్ము లేకపోవడంతో నీరు చేరడం లేదని, దీంతో 1500 ఎకరాలు పంట భూమి బీడు భూమిగా మారుతుందని ఎంపీటీసీ సభ్యుడు రవి, రైతులు తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వారు స్పందించారు. వారి ఆదేశాలతో అధికారులు తూము నిర్మాణానికి పరిశీలించారు. జిల్లా అధికారులకు ప్రతిపాదనలను పంపి త్వరితగతిన తూము నిర్మిస్తామన్నారు.

ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే చర్యలు


- శివగిరి గుంట పోరంబోకు భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

పిచ్చాటూరు: మండలంలోని ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జా చేయడానికి యత్నిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ మధుసూదన్‌రావు హెచ్చరించారు. శుక్రవారం శివగిరిలో సర్వే నంబర్ 176లో 7.04 ఎకరాలు, సర్వే నంబర్ 177లో 4.17 ఎకరాలు భూమి గుంట పోరంబోకు (ప్రభుత్వ భూమి) అన్నారు. ఈ భూమిలో సుమారు 4.30 ఎకరాల భూమికి గతంలో తహసీల్దార్ తమకు పట్టా ఇచ్చారని పేర్కొంటూ కొందరు స్థలాన్ని చదువు చేయడానికి పూనుకున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని శివగిరి సర్పంచ్ మోహన్ నాయుడు, గ్రామస్తులు ఫిర్యాదు చేశారన్నారు. సర్వే నంబర్లు 176, 177 రెండునూ గుంట పోరంబోకు భూమి అని, అవి నకిలీ పట్టాలని గుర్తించామన్నారు. ఆ భూముల్లో ప్రభుత్వ భూమి అని బోర్డు నాటినట్లు చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుధాకర్, వీఆర్‌ఓ రూపేష్ తదితరులు పాల్గొన్నారు.




గుంట పోరంబోకు భూమిలో బోర్డు నాటిన రెవెన్యూ అధికారులు











కాత్యాయనిదేవిగా ఏడుగంగల అమ్మవారు, సరస్వతిదేవిగా ముత్యాలమ్మ, కాత్యాయనిదేవిగా జ్ఞానప్రసూనాంబ, సరస్వతిదేవిగా కనకదుర్గమ్మ, వ్యాఘ్రాసుర వధ అలంకారంలో జ్ఞానప్రసూనాంబ



కైలాసనాథకోనలో సరస్వతిదేవిగా కామాక్షాంబిక

అమ్మా.. శక్తి స్వరూపిణి

శ్రీకాళహస్తి: దసరా ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం అమ్మవారు పలు రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జ్ఞానప్రసూనాంబికదేవి వ్యాఘ్రాసురవధ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఏర్పాటు చేసిన బొమ్మలకొలువులో అమ్మవారు కాత్యాయనిదేవిగా కొలువుదీరారు. అలాగే కనకదుర్గమ్మ మహాసరస్వతిదేవిగా పూజలందుకున్నారు. బజారువీధిలోని కన్యకాపరమేశ్వరి సరస్వతిదేవిగా కటాక్షించారు. పానగల్ గంగమ్మ సరస్వతిదేవిగా, భాస్కరపేటలో చాముండేశ్వరి, ఏడుగంగల అమ్మవారు కాత్యాయనిగా, కొత్తపేటలోని శీతాలాంబ అమ్మవారు కాత్యాయనదేవిగా, బంగారమ్మ సరస్వతిదేవిగా దర్శనమిచ్చారు.

సరస్వతీదేవిగా పార్వతీదేవి

ఏర్పేడు: చిందేపల్లిలోని పార్వతీదేవి సరస్వతి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు. పాపానాయుడుపేట భద్రకాళి, అంజిమేడు గంగమ్మ, గుడిమల్లం ఆనందవల్లీ దేవి, మూలకండ్రిగ ఓసూరమ్మ ఆలయాల్లో అమ్మవారికి విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు.

లక్ష్మీదేవిగా పచ్చాలమ్మ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పల్లమాలలో వెలసిన పచ్చాలమ్మ శుక్రవారం లక్ష్మీదేవిగా దర్శమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం పూలు, కరెన్సీ నోట్లతో అలంకరించి భక్తులకు దర్శనం కలిపించారు. వారికి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ నిరంజన్‌రెడ్డి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

దుర్గ అలంకారంలో మరకదాంబిక అమ్మవారు

నాగలాపురం: సర్వమంగళా సమేత పళ్లికొండేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అమ్మవారు దుర్గ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులుగా కారణికి చెందిన మాధవి ఢిల్లీబాబు, మునిరత్నం వ్యవహరించారు. ఆలయ చైర్మన్ ఏవీఎం మునిచంద్రశేఖర్ రెడ్డి (బాలాజీ రెడ్డి), ఈవో రామచంద్రారెడ్డి, పాలక మండలి సభ్యులు కె.ఆనంద్, జి.మునివేలు పాల్గొన్నారు.

సరస్వతిదేవిగా సర్వమంగళాదేవి

సత్యవేడు: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సర్వమంగళాదేవి సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ధర్మకర్త రవికుమార్ దేవర్, అర్చకులు ప్రసాదాలు, కుంకుమ పంచిపెట్టారు.


మీనాక్షిగా అవనాక్షమ్మ

నారాయణవనం: మండలంలోని సముదాయంలో వెలసిన టీటీడీ అనుబంధ అవనాక్షమ్మ ఆలయంలో అమ్మవారు శుక్రవారం సాయంత్రం మదుర మీనాక్షిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి సర్కారు అభిషేకం చేశారు. టీటీడీ స్థానిక ఆలయాల ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ ఏకాంబరం, ఆలయ అధికారి నాగరాజు తదితరులు ఉత్సవాలను పర్యవేక్షించారు. అదేవిధంగా ప్రముఖ పర్యాటక కేంద్రమైన కైలాసనాథ కోనలోని కామాక్షాంబిక సమేత కైలాసనాథస్వామి ఆలయంలో అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులను అనుగ్రహించారు. ఆలయానికి వచ్చిన మహిళలతో సామూహిక సుమంగళి వ్రతాన్ని చేయించారు. స్థానిక ధర్మరాజుల ఆలయంలో సాయంత్రం ద్రౌపదీదేవి మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు.











సరస్వతిదేవిగా బంగారమ్మ, చిందేపల్లిలో సరస్వతిదేవిగా.., బుచ్చినాయుడుకండ్రిగ: లక్ష్మీదేవిగా పచ్చాలమ్మ, దుర్గ అలంకారంలో మరకదాంబిక అమ్మవారు, సత్యవేడు: సరస్వతి దేవిగా సర్వమంగళాదేవి



మహాలక్ష్మిగా ద్రౌపదీదేవి